క్లుప్తంగా

తపాలా బీమాను వినియోగించుకోవాలి

నర్వ: తక్కువ ప్రీమియం, ఎక్కువ బోనస్ ఇచ్చే ఎకైక పాలసీ తపాలా బీమా అని, సద్విని యోగం చేసుకోవాలని జిల్లా సబ్ డివిజన్ అధికారి రవికుమార్ అన్నారు. తపాలా శాఖ ద్వారా 1854 నుంచి పాలసీలను అందిస్తు న్నారని వివరించారు. ఏటా ఫిబ్రవరి 1ని తపాలా బీమా రోజుగా నిర్వహిస్తున్న సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పరిమితం అయిన ఈ పాలసీని కాల క్రమేణా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రొఫెషనల్ కోర్సులు పూర్తిచేసిన వారికీ అందిస్తున్నార న్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి పట్టభ ద్రులు అయిన ప్రతి ఒక్కరూ ఈ పాలసీ తీసు కోవడానికి అర్హులు అని అన్నారు. కావున అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరా లకు సమీప కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విరాళం

నర్వ: మండలంలోని లంకాల్ గ్రామంలో ఈ నెల 5, 6న, నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమా లకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు టీపీ ఎస్ చెన్నయ్యసాగర్ విరాళం అందించారు. 5న గ్రామంలో చేపట్టే శివపూజ, 6న, శివపార్వ తుల కల్యాణానికి రూ. 30 వేలు విరాళం అం దించారు. చెన్నయ్యసాగర్‌ను శివభక్తులు, గ్రామస్తులు అభినందించారు. నాయకులు బీసం రవికుమార్, నరేష్, కోట్లశ్రీనివాస్, రాజు, కృష్ణయ్య, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, శివస్వా ములు తదితరులున్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు



మాగనూర్: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకం గా చేపట్టిన కంటి వెలుగు రెండవ దశ కార్య క్రమం కొనసాగుతోంది. మాగనూర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాలు స్థానిక ప్రజాప్రతిని ధుల సమన్వయంతో విజయవంతంగా సాగుతున్నాయని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి తెలి పారు. కంటి సంబంధ సమస్యలు ఉన్న ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం



దామరగిద్ద: సీజనల్ వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ ఫండ్ ఇం డియా సంస్థ జోనల్ సూపర్‌వైజర్ కృష్ణ, సర్పంచ్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి విజ య్‌కుమార్‌లు అన్నారు. బుధవారం మం డలంలోని నర్సాపూర్ గ్రామంలో చైల్డ్ ఫండ్ సంస్థ ఆధర్యంలో స్థానికులకు అవగాహన క ల్పించారు. వార్డు సభ్యులు, మల్లమ్మ, అశోక్, మహిళలు పాల్గొన్నారు.

25 గొర్రెల అపహరణ

మరికల్: మండలంలోని ఎక్లాస్‌పూర్ స్టేజీ దగ్గర గత నెల 29న రాత్రి నిలిచిన గొర్రెల మంద నుంచి 25 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన ఘటన బుధవారం ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. గొర్రెల మంద దగ్గర ఉన్న కాపారులపై ఎదో మత్తుమందు చల్లి రూ. 2 లక్షల విలువైన 25 గొర్రెలను కొం దరు ఎత్తుకెళ్లారు. మరుసటి రోజు ఉదయం బాటసారులు వచ్చి కాపారులను నిద్రలేపగా గొర్రెలు చోరికి గురైనట్లు గుర్తించారు. ఈ విష యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు రహస్యంగా విచారణ చేపట్టారు. సీసీ పుటేజీల ద్వారా అనుమానితులుగా ఉన్న వ్యక్తుల కారును అదుపులోకి తీసుకున్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

కోయిల్‌కొండ: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని జేడీఎం కృష్ణయ్య అన్నారు. బుధవారం మం డల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనులను వేగం వంతం చేయాలని, కూలీల సంఖ్యను పెంచా లని, ఉపాధిహామీలో వంద రోజులు పూర్త యిన వారి కుటుంబాల్లో ఒకరికి ట్రైనింగ్ ఇవ్వా లన్నారు. అనంతరం గ్రామాల్లో చేపడుతున్న శ్మశాన వాటిక, క్రీడా ప్రాంగణాలను, త్వరి తగతిన పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ జయ రాములు, డీపీఎం నవీద్, సూపరింటెండెంట్ హరిశ్చంద్రారెడ్డి, పాల్గొన్నారు.

పశువులకు గర్భధారణ చికిత్సలు

దేవరకద్ర: గోపన్‌పల్లిలో బుధవారం పశువు లకు గార్భధారణ చికిత్సలు నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ రషీద్, పశు వైద్యాధికారి జీషన్‌అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. గర్భసంచికి సంబం ధించిన వ్యాధులకు, కృత్రిమ గార్భధారణ వం టి చికిత్సలు నిర్వహించారు. 175 ఆవులు, గేదెలు, దూడలకు చికిత్సలు నిర్వహించి కావా ల్సిన మందులను పంపిణీ చేశారు.

లీకేజీల 'భగీరథ'



సింగార్‌బేస్‌లో లీకేజీతో తవ్వి వదిలేసిన గుంత



పల్ల వీధిలో రోడ్డుపై పారుతున్న నీరు

- నీరు రోడ్ల వెంట పారి కలుషితమవుతున్న నీరు
- తాగునీటి సరఫరాలో అంతరాయం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

నారాయణపేట టౌన్ : పట్టణంలో మిషన్ భగీ రథ పనులు వేగంగా పూర్తి అవుతున్నప్పటికీ లీకే జీలతో నీరు కలుషితం అవుతోంది. అంతేకాకుం డా కొన్ని చోట్ల తాగునీరు వృధాగా రోడ్లపై పారు తోంది. ఇంటింటికి నల్లా కనెక్షన్లు ఇచ్చి రెండు నెలలు కూడా గడవకముందే మరమ్మతు దశకు చేరుకోవడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ పనుల్లో ప్రధాన పైపు లైన్ ఏర్పాటు చేపడుతూ, దాంతో పాటు వివిధ కాలనీల్లోకి చిన్న పైపు లైన్ పనులు చేపట్టారు. ఇంటింటి కనెక్షన్ అందించేం దుకు సీసీ రోడ్లను తవ్వించారు. కాగా రోడ్డు పం క్చర్ పనుల నిమిత్తం జేసీబీలతో తవ్వడంతో మళ్లీ ప్రధాన పైపులు లీకేజీ అవుతున్నాయి. దీం తో పనుల కోసం తవ్విన గుంతలతో వాహన దారులు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు లీకే జీలతో మంచినీరు అందక కాలనీల ప్రజలు సమ స్యలు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని పళ్ల వీధిలో ఎక్కువగా పైపులు లీకేజీ అయ్యాయి. నెలల గడిచినా మరమ్మతులు చేపట్టడం లేదు. దీంతో లీకేజీ అయిన నీరు నిలిచిన చోట పం దులు విహారం చేస్తున్నాయి. అదేవిధంగా సివిల్ లైన్, సింగార్‌బేస్‌లో లీకేజీల వల్ల మంచినీరు రోడ్డుపై పారుతోంది. వాహనదారులు, పాదచా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా లీకేజీల వల్ల కొన్నిచోట్ల నీరు కలు షితమవుతోందని వాపోతున్నారు. తద్వారా తాగునీటికి సమస్య తప్పడం లేదని వాపోతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లీకేజీ పనులను చేపట్టి తాగు నీటి సమస్య రాకుం డా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

పట్టణంలో భగీరథ పైపు లైన్ లీకేజీలు ఉన్న చోట్ల మరమ్మతులు చేయిస్తున్నాం. చాలాచోట్ల సమస్య పరిష్కారం చేశాం. ఇంకా ఎక్కడెక్కడ సమస్య ఉందో పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. త్వరలోనే పూర్తిచేసి తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం.

– సునీత, మున్సిపల్ కమిషనర్, నారాయణపేట

'దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి'

మక్తల్: యాలాల్ పోలీస్‌స్టేషన్‌పై శివభక్తుల పేరుతో దాడిచేసి, స్టేషన్‌లో ఉన్న దళిత యువకుడిని కొందరు చంపడానికి ప్రయత్నిం చారని కేఎన్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న బుధవారం ఆరోపించారు. విలేకరులతో మాట్లా డుతూ సదరు యువకుడికి, వేరొక సామాజిక వర్గా నికి చెందిన మరో యువకుడికి మధ్య గతంతో చిన్నగొడవ జరిగిందన్నారు. పాతకక్షతో శివమాల ధరించిన అతడు కలుగజేసుకొని, మరికొందరితో కలిసి పోలీస్ స్టేషన్లో ఉన్న దళిత యువకుడిపై దాడి చేశారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కేఎన్‌పీఎస్ నాయకులు రాములు, కమ్మరి నారాయణ, నర్సింహ తదిత రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేఎన్‌పీఎస్ నాయకులు

నిందితుడిని శిక్షించాలని రాస్తారోకో



మరికల్‌లో రాస్తారోకో చేస్తున్న శివభక్తులు

మరికల్: శివమాలధారులపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని బుధవారం మరికల్ మం డల శివభక్తులు చౌరస్తాలో రాస్తారోకో చేశారు. తాండూరు మండలం యాలాల్ గ్రామంలో పూజలు చేస్తుండగా వచ్చిన భజన పాటల శబ్దా నికి ఓ మతానికి చెందిన వ్యక్తి మాలాధారుల మెడలో ఉన్న మాలను తెంపి వారిపై దాడి చేశారని ఆరోపించారు. తరుచుగా హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవడంలో విఫల మవుతుందన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆకట్టుకున్న ఎల్లమ్మ నాటకం



పౌరాణిక నాటకంలోని ఓ సన్నివేశం

ఊట్కూరు: మండలంలోని బిజ్వార్ గ్రామంలో ఎల్లమ్మ జాతర సందర్భంగా మంగళవారం నిర్వ హించిన రేణుకా ఎల్లమ్మ పౌరాణిక నాటకం ఆకట్టుకుంది. నెల రోజులుగా శిక్షణ పొంది 4 రోజుల నుంచి గ్రామంలోని యువకులు ఈ నాటకాన్ని ప్రదర్శిం చారు. ఎల్లమ్మ పౌరాణిక నాటకం తిల కించేందుకు కొత్తపల్లి, అవుసలోనిప ల్లి, మొగ్దుంపూర్ తదితర గ్రామాల నుంచి ప్రజలు అధికసంఖ్యలో హాజర య్యారు. నాటకంలో శిక్షణ ఇచ్చిన పంతులు జయరాములుకు గ్రామ స్తులు శాలువ, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో పార్ల వెంకటేశ్, చంద్రప్ప, సుధాకర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, హను మప్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా అంగన్‌వాడీ

- ఒకే గదిలో ఆటపాటలతో పాటు వంటవార్పు
- ఇబ్బందులకు గురవుతున్న చిన్నారులు
- పట్టించుకోని అధికారులు



ఎడివెళ్లిలో చిన్నగదిలో అంగన్‌వాడీ కేంద్రం

ఊట్కూర్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నా రులకు పౌష్టికాహారంతో పాటు చదువు అందించా లన్న ప్రభుత్వ ఆశయాన్ని అధికారుల నిర్లక్ష్యం నీరుగారుస్తోంది. మండలంలోని ఎడివెళ్లిలో పరిస్థితి మరి దారుణంగా ఉండడంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ రెండు అంగన్ వాడీ కేంద్రాలతో పాటు మినీ అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోంది. కాగా మినీ అంగన్‌వాడీ కేంద్రం పక్కా భవనంలో, ఒక అంగన్‌వాడీ కేంద్రం పాఠశా లలోని అదనపు గదిలో కొనసాగుతుండగా, మరో అంగన్‌వాడీ కేంద్రం పంచాయతీ కార్యాలయం లోని చిన్న గదిలో కొనసాగుతోంది. ఈ కేంద్రానికి సుమారు 20 మంది చిన్నారులు వస్తున్నారు. కాగా ఆ చిన్నగదిలోనే చిన్నారులకు ఆటపాటలతో పాటు, వంటవార్పు అక్కడే నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన బియ్యం, నూనె, గుడ్లు తదితర వంట సామగ్రిని అందులోనే నిల్వచేస్తున్నారు. ఇలా అన్ని ఉన్న ఒకే ఒక్క చిన్న గదిలో నిర్వహిస్తుండడంతో చిన్నారు లకు ఇబ్బందులు తప్పడం లేదు. అదేవిధంగా పం చాయతీ కార్యాలయానికి వివిధ పనులపై గ్రామ స్తులు, ప్రజాప్రతినిధులు వస్తుండడంతో గది తలుపులు మూసి ఉంచుతున్నారని చిన్నారుల తల్లి దండ్రులు వాపోతున్నారు. పౌష్టికాహారం తీసుకో వడం కోసం వచ్చే గర్భిణులు, బాలింతలకూ ఇబ్బందులు తప్పడం లేదని చెబుతున్నారు. సమ స్యపై పలుమార్లు విన్నవించినా అధికారులు పట్టిం చుకోవడం లేదు. విషయమై సీడీపీఓ జయను వివ రణ కోరగా అద్దెభవనంలో అంగన్‌వాడీ కేంద్రాన్నీ ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగిస్తామన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసి స్తున్న విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా రాణించాల న్నదే వీజేఆర్ ఫౌండేషన్ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు వలంటీర్లు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆరు పేపర్లకు అనుగుణం గా ప్రముఖ విద్యా నిపుణులచే స్టడీ మెటీరియల్ రూపొందించినట్లు తెలిపారు. రూ.20లక్షల వ్యయంతో 3,500 ఇంగ్లిష్ మీడియం, 1,500 తెలుగు మీడియం స్టడీ మెటీరియల్ అందిస్తున్నా మన్నారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎం లక్ష్మీదేవి, వలం టీర్లు అనిల్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పద్మజ, జమున, జ్యోతి, లలిత, సభసుల్తాన, ఫాజియా, స్వాతి, మానస, ఇందిరాదేవి, సురేఖ, వరలక్ష్మి, రాజేశ్వరి ఉన్నారు.

వైభవంగా రథోత్సవం

కృష్ణా: మండలంలోని కుసుమర్తి గ్రామంలోని అం బభవానీ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం వైభవంగా రథోత్సవం నిర్వహిం చారు. వేలాది మంది భక్తులు ఉత్సవాలకు తరలి వచ్చారు. చేగుంట క్షీరలింగ మహాస్వామి పాల్గొని భక్తులకు సందేశాన్ని అందించారు. సర్పంచ్ రేణుక, ఎంపీపీ పూర్ణిమ, జెడ్పీటీసీ సభ్యురాలు అం జనమ్మ, మండల నాయకులు శివరాజ్‌పాటీల్, తిమ్మప్ప, ప్రతాప్‌గౌడ, అనిల్ పాల్గొన్నారు.

గణపతి పూజ

మాగనూర్: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం లో బుధవారం శ్రీవీరాంజనేయస్వామి దేవాలయం లో గణపతి పూజ కార్యక్రమం గ్రామస్తులు ఘనం గా నిర్వహించారు. గురువారం ఆలయంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ నిర్వహిస్తు న్నట్లు శ్రీ ప్రభు(వడ్డేమాన్) మల్లికార్జున గురు స్వామి తెలిపారు. గ్రామంలో నూతన ధ్వజస్తంభం , నవగ్రహ, గణపతి, కుమారస్వామి, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా పూర్ణచందర్

కోస్గి: ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా చైర్మ న్‌గా పట్టణంలోని శ్రీహర్ష ఆస్పత్రి వైద్యులు పూర్ణ చందర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. పూర్ణచందర్ యాదవ్ ఎన్నిక పట్ల మండల ప్రైవేట్ వైద్యుల సం ఘం హర్షం వ్యక్తం చేసింది.

మార్మోగిన శివ నామస్మరణ



ఊట్కూర్: ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపడిపూజ సందర్భంగా ఊట్కూర్‌లో బుధవారం శివనామస్మ రణ మార్మోగింది. వీరభద్రేశ్వర దేవాలయం దగ్గర పూజా కార్యక్రమాన్ని శివమాలాధారులు భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. ఉదయం వీరభద్రేశ్వర దేవా లయం నుంచి గ్రామ పురవీధులలో కలశ ఊరేగిం పు చేపట్టారు. పురంధరుల విన్యాసాలు, నందికోల భక్తులను ఆకట్టుకొన్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు, మహిళలు హారతులతో స్వాగతం పలి కారు. అనంతరం పూజలు నిర్వహించారు. అన్న దానం చేశారు. మండలంలోని పలు గ్రామాల నుం చి శివభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సర్పం చ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, గురు స్వాములు ప్రభులింగం , భీంరెడ్డి, రాముగౌడ్, నజలపురం నర్సిములు తది తరులు పాల్గొన్నారు.



మంత్రోనిపల్లిలో పాల్గొన్న భక్తులు

ధన్వాడ: మంత్రోనిపల్లిలో మల్లికార్జునస్వామి మహాపడి పూజను శివమాలాధారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రభు గురుస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. మాలాధారులు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

మద్దూరు: భాషా పండితులకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించాలని ఆ జేఏసీ జిల్లా నాయ కులు యశ్వంత్, అనంతయ్యలు డిమాండ్ చేశారు. రాష్ట్ర పండిత జేఏసీ పిలుపు మేరకు గురువారం నుంచి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో 9, 10 తరగతులకు బోధనను నిలిపివేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రెనివట్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పాషాకు వినతిపత్రం అందజేశారు. 2017 ప్రపంచ తెలుగు మహాసభల్లో సీఎం కేసీఆర్ పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చి, కోర్టు కేసుల సాకుతో ప్రమో షన్లు నిలిపివేయడం శోచనీయమన్నారు. ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

కంఠస్థ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ





బహుమతులు అందుకున్న నర్వ విద్యార్థులు

నర్వ: భీష్మ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన విష్ణుసహస్రనామ కం ఠస్థ పోటీల్లో నర్వ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా విష్ణుసహస్రనామాల కంఠస్థ పోటీల్లో జిల్లాస్థాయి ప్రథమ బహుమతి విజేతగా ప్రతిభ పాఠశాలకు చెందిన నందన్ సాయి, ద్వితీయ బహుమతి విజేతగా నర్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అశ్వినిలు నిలిచారు. నర్వకు చెందిన మరో 20 మంది విద్యార్థులు సైతం ఈ పోటీల్లో పాల్గొని ప్రోత్సాహక బహుమతులు అందుకున్నట్లు రామకృష్ణ, వివేకనంద సేవాసమితి మండల కన్వీనర్ నరేష్ తెలిపారు. పోటీల అనం తరం విజేతలు తిరుమల తిరుపతి దేవస్థానం, హిందు ధర్మప్రచార సమితి జిల్లా కన్వీనర్ ఉత్తరాప ల్లి రామాచారి, ప్రతినిధుల చేతుల మీదుగా బహు మతులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను మండల విద్యావేత్తలు, ఆధ్యాత్మికవేత్తలు అభినందించారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

మద్దూరు: రాష్ట్రంలో ఈ నెల 3 నుంచి జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్య వర్గ సభ్యుడు విజయ్ డిమాండ్ చేశారు. బుధ వారం మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిధుల కేటాయింపుపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్రంలో విద్యావ్యవ స్థలో అన్నిస్థాయిలలో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది కొరత ఉంద న్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు అంజలి, రమేష్, గోవిందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నారాయణపేట టౌన్ : భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ అన్నారు. బుధవారం జిల్లా కేం ద్రంలోని మున్సిపల్ పార్కు ఎదుట తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మిక ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కాశీనాథ్, పీడీఎస్‌యూ అధ్యక్షుడు సాయి, అంజి సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి నర్సింహా, రామాంజనేయులు, కన కరాయుడు, చిన్నబాలు, సాయిలు, కృష్ణసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మడలేశ్వర స్వామి జయంతి

ధన్వాడ: రజకుల దైవం అయిన మడలేశ్వర స్వామి జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం కార్యాలయం వద్ద బుధవారం మడలేశ్వర స్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో రజక సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, నర్సిములు, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

తహసీల్దార్ కార్యాలయ పనులు ప్రారంభం



ధన్వాడ: నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం పనులను బుధవారం అధికారులు ప్రారంభిం చారు. మండల కేంద్రంలో గతంలో ఉన్న తహసీ ల్దార్ కార్యాలయ స్థలంలో కాకుండా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న స్థలంలో నూతనం గా నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు.

గోశాలకు పశువుల తరలింపు

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలో ఇష్టానుసా రంగా రోడ్లపై వదిలివేసిన పశువులను మున్సిపల్ కమిషనర్ సునీత ఆదేశాల మేరకు పట్టణ శివా రులో మాత మాణికేశ్వరీ ఆశ్రమం వద్ద ఉన్న గోశా లకు తరలించారు. శానిటేషన్ సూపర్‌వైజర్ చెన్నకే శవులు ప్రైవేట్ కూలీల సహాయంతో కార్యక్రమం చేపట్టారు. యజమానులు గోవులను రోడ్లపై వదిలి వేయొద్దన్నారు. ఈ విషయంపై ఇదివరకు నోటీ సులు కూడా ఇచ్చామన్నారు. ఇకపై పునరావృతం అయితే జరిమానా తప్పదని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు.



బాపునగర్ రహదారిలో పశువులను తరలిస్తున్న కూలీలు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ, పోలీసులు

మాగనూర్: ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఎక్కు వగా అవుతున్నాయని, వాటిపై అప్రమత్తత అవస రమని మాగనూర్ ఏఎస్‌ఐ అంజన్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వడ్వాట్ గ్రామం లోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో డయల్-100 సిబ్బందితో కలిసి ప్రజలకు అవ గాహన కల్పించారు. బంపర్ డ్రా తగిలిందని, ఫోన్‌కు ఎస్‌ఎంఎస్ వచ్చింది వాటిపై క్లిక్ చేయమని ఎవరైనా ఫోన్ చేస్తే నమ్మవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారినపడితే వెంటనే టోల్‌ఫ్రీ నం బర్ 1930కి కాల్ చేసి సమాచారం అందించాల న్నారు. స్పందించి 24 గంటల లోపు డబ్బులు తిరిగి ఇప్పిస్తామన్నారు. సిబ్బంది మహేష్, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఐ అరుణ్, పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్, స్థానిక బీఆర్‌ఎస్ నాయ కుడు భీంరెడ్డి, హెచ్‌ఎం విశ్వనాథ్‌లు అన్నారు. బుధవారం మండలంలోని కాన్‌కుర్తి జెడ్పీఉన్నత పాఠశాల ఆవరణలో సురక్ష పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ రక్షణ చట్టాలు, రోడ్డు, శాంతి భద్రతలు వంటి అంశాల పై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, బాలకా ర్మిక వ్యవస్థ నిర్మూలన, సెల్‌ఫోన్ వినియోగంలో అనర్థాలు, రోడ్డు భద్రత, మూఢనమ్మకాలు వంటి వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్ ఎం విశ్వనాథ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొ న్నారు.

3న చాదర్ ఊరేగింపు

అమరచింత: అజ్మీర్ దర్గా షరీఫ్‌కు మండల కేంద్రం నుంచి ఫిబ్రవరి 3న చాదర్‌ను భక్తిశ్రద్ధలతో తరలిం చే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మజీద్ కమిటీ అ ధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో వనపర్తి జిల్లాగా, అమరచింత మండలం ఏర్పడాలని అజ్మీర్ దర్గా షరీఫ్‌కు మొక్కుకున్నామ న్నారు. మండలంతో పాటు జిల్లా ఏర్పడటంతో ఆనాటి నుంచి ఏటా అజ్మీర్ దర్గాకు చాదర్‌ను క్రమం తప్పకుండా పంపుతున్నామని తెలిపారు. శుక్రవారం ఊరేగింపుతో పాటు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రజ లకు మహబూబ్ ఉస్సేని దర్గా వద్ద అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మండలం ఏర్పాటు కోసం మానవహారం

కోయిల్‌కొండ: గార్లపహాడ్ జేఏసీ మండల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గార్లపహాడ్‌లో విద్యార్థులతో కలిసి అంబేడ్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అం తకు ముందు గ్రామంలో పురవీధుల వెంట గార్ల పహాడ్‌ను మండలంగా ప్రకటించాలని నినా దాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అప్పటి వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సర్పంచ్ ఆంజనేయులు, కన్వీ నర్ రాముహనాయక్, వెంకట్రామిరెడ్డి, రమేష్, రవి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.